మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :358 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 28-05-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



## కాళేశ్వరం కమీషన్ ముందు

# గులాబీ బాస్ హాజరయ్యేనా...

సారొస్తారొస్తారా..? మరోసారి ఈ ప్రశ్న తెరపైకి వచ్చింది. విచారణకు హాజరు కావాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 5 .. డేట్ కూడా ఫిక్స్ అయింది. అప్పటి మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్ కూడా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది కమిషన్. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది తెలంగాణ ప్రభుత్వం. జస్టిస్ %ూజ% ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా పూర్తయ్యే దశకు చేరుకుంది. ఈ చివరి దశలో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న ఈటెల రాజేందర్, చివరగా జూన్ 9న హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

నోటీసు అందుకున్న అప్పటి నుంచి పార్టీలో కాళేశ్వరం కమిషన్ ముందుకు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది. ఇప్పటికీ కెసిఆర్ ఫామ్ హౌస్ లో చాలాసార్లు దీనిపై చర్చించారు. పార్టీతో పాటు న్యాయ నిపుణులతో చర్చలు జరిపి సలహాలు తీసుకున్నారు. గతంలో విద్యుత్ కొనుగోళ్లపై వేసిన కమిషన్ పై నోటీసు అందుకున్న కేసీఆర్ చాలా తీవ్రంగా ప్రతిస్పందించారు. కమిషన్‌కు లేఖ రాస్తూ కమిషన్ ఏర్పాటు, కమిషన్ గా ఉన్న జస్టిస్ నరసింహారెడ్డి అక్కడ కొనసాగడం తప్పంటూ తీవ్రంగా విమర్శించారు. ఇప్పుడు మాత్రం ఆ పంథాలో వెళ్లకూడదని భావిస్తున్నట్లు తెలిసింది.

అయితే నిజానికి పోయిన ఏడాది అసెంబ్లీలో కాళేశ్వరంపై కావాలంటే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించుకోండి అంటూ సవాల్ విసిరిందే బీఆర్ఎస్. తీరా ప్రభుత్వం విచారణకు ఆదేశించిన తర్వాత హాజరు కాకపోతే ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని, కమిషన్‌ను గౌరవించకపోతే అది బీఆర్ఎస్ పై దెబ్బ పడుతుందని భావిస్తున్నారు. హాజరైతే ప్రజల్లో సింపతీ పెరుగుతుందని, ప్రభుత్వం కావాలనే కక్ష గట్టి విచారణలకు తిప్పుతుందని సంకేతాలు వెళ్తాయని భావిస్తున్నారు. మొత్తానికి మొదటిసారిగా ఓ విచారణకు గులాబీ దళపతి హాజరవుతారని తెలుస్తోంది. మరోవైపు పార్టీలో గంభీర వాతావరణం కనిపిస్తుంది. జూన్ 5 బిగ్ డే అంటూ చర్చిస్తున్నారు కార్యకర్తలు.

ఇక కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇప్పటికే 400 పేజీల నివేదికను సిద్ధం చేసింది. గత ప్రభుత్వ హయాంలో కీలక పోస్టులను డీల్ చేసిన అధికారులు సోమేష్‌కుమార్, స్మిత సబర్వాల్, రజత్‌కుమార్ వంటి వారిని బహిరంగ విచారణకు పిలిచింది. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు, కాళేశ్వరంగా రూపాంతరం చెందడం మొదలు, ప్రాజెక్టు డిజైన్‌లు, అనుమతులు, నిధులకు సంబంధించిన కీలక సమాచారాన్ని రికార్డు చేసింది. ముఖ్య ప్రాజెక్టు వ్యయాన్ని లక్ష కోట్లకు పెంచడంపై ఆరా తీసింది. నిర్మాణం పూర్తి కాకుండానే బకాయిల చెల్లింపుపై కూడా కూపీలాగింది.

ఈ సమాచారాన్ని క్రోడికరించిన పీసీ ఘోష్ కమిషన్.. గత ప్రభుత్వ హయాంలో కీలక నిర్ణయాలు తీసుకున్న పెద్దలను ప్రశ్నించాలని నిర్ణయించింది. ఆ క్రమంలోనే నోటీసులు జారీ అయ్యాయి. ఇక, మాజీ సీఎం కేసీఆర్, అప్పటి మంత్రులు హరీష్‌రావు, ఈటల విచారణకు సంబంధించి ఇప్పటికే కొశ్చనరీ సిద్ధమైందా? టెక్నికల్ అంశాలతో పాటు నిధుల వ్యవహారంపై కూడా కమిషన్ ప్రధానంగా ఫోకస్ చేసిందా?. నోటీసులపై బీఆర్ ఎస్, ముఖ్యంగా కేసీఆర్ స్ట్రాటెజీ ఎలా వుండబోతుందన్నది చర్చగా మారింది.

## కవిత రాజకీయ అడుగులు

# అటువైపేనా..?



సొంత పార్టీపై అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దారెటు అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. పార్టీతో దూరంగా ఉంటున్న కవిత.. సొంత పార్టీ దిశగా అడుగులు వేస్తున్నారనే ఊహాగానాలు తెలంగాణ రాజకీయవర్గాల్లో జోరందుకుంది. ఇక నిన్న కవితతో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదరరావుతో పాటు పార్టీ లీగల్ సెల్ ఇంచార్జ్ గండ్ర మోహనరావు సమావేశమయ్యారు. కవితను బుజ్జగించేందుకు ఆ ఇద్దరు నేతలు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని తెలుస్తోంది.మరోవైపు కవిత వ్యవహారంపై బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. తండ్రి, కూతురి మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ పెడుతున్నారని.. షర్మిల తరహాలో కవిత కూడా పాదయాత్ర చేస్తారని కామెంట్ చేశారు. ఇదిలా ఉంటే తన యాక్షన్ ప్లాన్ అమలు చేసే దిశగా కవిత అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ జాగృతికి సంబంధించి 11 ఏరియాలకు కోఆర్డినేటర్లను నియమించారు. సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేశామన్నారు. టీజీబీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామమని.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. మోదీ కోసమే సీఎం రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు.

ఇటీవలె ఆమె బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వ్యక్తిగతంగా రాసిన ఒక లేఖ లీక్ అయిన విషయం తెలిసిందే. దానిపై కవిత స్పందిస్తూ.. తన లేక ఎలా లీక్ అయింది అంటూ ప్రశ్నించారు. పార్టీలో కోవర్టులు ఉన్నారని, కేసీఆర్ దేవుడే కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ మండిపడ్డారు. కవిత లేకపై బీఆర్ఎస్ వర్కింగ్ 2లో

## పొటాష్ మైనింగ్ వైపు భారత్ అడుగులు



ఖనిజ సంపదలో కీలకమైన మైలురాయిను విజయవంతంగా అధిగమించింది భారత ప్రభుత్వం. తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ విజయవంతంగా అడుగులు వేస్తోందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధిని సాధిస్తున్నామని మంత్రి తెలిపారు.కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లిష్టమైన ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం విజయవంతంగా ముగిసింది. వేలానికి ఉంచిన 15 బ్లాకులలో 10 బ్లాకుల వేలం విజయవంతంగా జరిగింది. ఈ 10 బ్లాకులలో గ్రాఫైట్, ఫాస్ఫరైట్, ఫాస్ఫేట్, అరుదైన భూమి మూలకాలు(%=జుజు%), వనాడియం వంటి కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాలు ఉన్నాయి. మొదటిసారిగా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో విస్తరించి ఉన్న పొటాష్, హాలైట్ ఉన్నాయి. దీనితో, కేంద్ర ప్రభుత్వం వేలం వేసిన మొత్తం బ్లాకుల సంఖ్య 34కి చేరుకుంది.భారత సర్కార్ తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ఇది దేశీయ పొటాష్ వనరులను వెలికితీయడంలో ఒక ప్రధాన ముందడుగుగా నిలుస్తుంది. దీంతో దేశంలో పొటాష్ మైనింగ్‌ను ఉత్ప్రేరకపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, వ్యవసాయ రంగానికి మద్దతును బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ మైలురాయి రాజస్థాన్ రాష్ట్రంలో కీలకమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాక్ యొక్క మొట్టమొదటి విజయవంతమైన వేలాన్ని కూడా సూచిస్తుంది. దేశంలో కీలకమైన ఖనిజాల అన్వేషణపై కూడా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. దేశంలో కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి ప్రయత్నిస్తోంది. 2లో

## రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా పద్మా పురస్కారాల ప్రదానోత్సవం



ఢిల్లీ: రాష్ట్రపతి భవన్‌లో పద్మా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పద్మ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి మంద కృష్ణ మాదిగ, కెఎల్ కృష్ణ, వదిరాజ్ రాఘవేంద్రాచార్య పంచముఖి తదితరులు పద్మ అవార్డులు అందుకోనున్నారు. కళ, సామాజిక సేవ, ప్రజా వ్యవహారాలు, సైన్స్, ఇంజనీరింగ్, వాణిజ్యం, పరిశ్రమ, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలు, పౌర సేవ వంటి విభిన్న రంగాలలో విశేష సేవలు అందించిన వారికి పౌర పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది.మొత్తం 139 మందిని కేంద్రం ప్రభుత్వం ఈ సంవత్సరం పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఏడు పద్మ విభూషణ్, 19 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. మొదటి విడతలో భాగంగా 71 మంది ప్రముఖులకు ఈ అవార్డులను రాష్ట్రపతి ప్రదానం చేశారు. రెండవ విడతలో భాగంగా 68 మందికి పద్మా పురస్కారాలు అందజేశారు. కాగా, ఇవాళ(మంగళవారం) ముగ్గురు పద్మ విభూషణ్ పురస్కారం అందుకోగా.. మరో తొమ్మిది మంది పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. అలాగే, మరో 56 మంది పద్మశ్రీ పురస్కారాలు అందుకున్నారు.

## నేడు, ఎల్లుండి భారీ వర్షాలు.

వర్షాకాలం ముందే వచ్చేసింది. రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పలు జిల్లాలకు అధికారులు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40-50 కి.మీ వేగంతో 2లో

## కత్తి పట్టుకుని నేరుగా పోలీసు స్టేషన్‌లోకి వచ్చిన యువకుడు



ఓ వ్యక్తి కొబ్బరి కాయలు కొట్టే కత్తి తో నేరుగా పోలీస్ స్టేషన్‌లోకి వచ్చాడు. మహిళను దారుణంగా హత్య చేశానంటూ లొంగిపోయాడు. దీంతో షాకైన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మహిళను కత్తితో తీవ్రంగా పొడిచి చంపి, ఆ తరువాత కత్తి పట్టుకుని పోలీస్ స్టేషన్ కి వెళ్ళాడు. నేనే చంపనంటూ. కత్తి పోలీస్ స్టేషన్ ఎదుట పడవేసి, 2లో

# సంపాదకీయం

పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న 'మీసాల' మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది.ఇక్కడే మరొక బాధాకర పరిణామం%–%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని, చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మోదీ పాకిస్థాన్ పీచమణిచారన్న అభిప్రాయాన్నీ బలంగా నాటుతున్నారు. పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీదకు తెచ్చామని ఆయన కూడా ప్రకటించారు. ఈ అవకాశం, ఈ స్వేచ్ఛ తమకు ఇచ్చినందుకు భారత దళాలు ప్రధాని మోదీకి మొక్కుతున్నాయి అనేవారూ బయలుదేరారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇంతవరకూ జరిగిన నాలుగు యుద్ధాల్లో అసంఖ్యాకంగా సైనికులు మరణించారు. ఆయుధాలకోసం రెండు దేశాలు విశేషంగా డబ్బు తగలబెట్టాయి. భారత ఉపఖండంలో రాజకీయం ఇప్పటికీ మతోన్మాదం ప్రాతిపదికనే కొనసాగుతున్న మాట కాదనలేని సత్యం. కశ్మీర్ పరిణామాలకూ అదే ఇంధనమవుతున్నది. హిందూత్వ రాజకీయాల మత కోణం దేశ ప్రజల మధ్య సృష్టిస్తున్న విభజన గురించి వివరించనక్కరలేదు. మతపరంగానో, సరిహద్దు వివాదం పరంగానో యుద్ధం తలెత్తితే అవతలి దేశాన్ని చీల్చి చెండాడాలని, దాన్ని నామరూపాలు లేకుండా చేసేయాలని పళ్ళు పటపటా కొరకడాన్ని అటూ ఇటూ గల ప్రజలకు అలవాటు చేశారు. భారత సైనిక దళాల మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నరవానే యుద్ధాన్ని గురించి కొద్ది రోజుల క్రితమే మంచి మాటలు చెప్పారు. యుద్ధాలు బాలీవుడ్ సినిమాలు కావన్నారు, యుద్ధాల్లో ఎంతమంది చనిపోతారో, మరెంతమంది వికలాంగులై జీవితాంతం ఎడతెగని వ్యథను అనుభవిస్తారో గుర్తు చేశారు. కురుక్షేత్రం లాంటి యుద్ధ గాథలు సినిమాల్లో, నాటకాల్లో చూడ్డానికే బాగుంటాయి. ఒకరినొకరు నరుక్కోడం, శత్రువు రొమ్ము చీల్చి రుధిరమ్ము తాగడం వాస్తవంలో ఎంతమాత్రం కోరదగినవి కావు. ఇప్పుడు సరిహద్దుల రక్షణలో కన్నార్పకుండా కాపలా కాస్తున్నవారిలో, యుద్ధాల్లో ప్రాణాలు విడుస్తున్నవారిలో అత్యధికులు పేద బహుజనులే. ఉపాధి కరువై పొట్ట కూటి కోసం సైన్యంలో చేరుతున్నవారే ఎక్కువమంది.పహల్గాం ఉగ్ర దాడి బహు హేయమైనది. ఈ ఉన్మాదులు భారత, పాకిస్థాన్‌లు చేరువ కాకుండా అన్ని తంత్రాలను ప్రయోగిస్తున్నారు. రెండు దేశాల మధ్య మతపరమైన దూరాన్ని పెంచి దాన్ని అధిగమించడానికి వీలు లేని స్థాయికి తీసుకువెడుతున్నారు.

## కవిత రాజకీయ అడుగులు అటువైపేనా..?

ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పరోక్షంగా స్పందించిన విషయం తెలిసిందే. ఎవరైనా లేఖలు రాయొచ్చని, తమది ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ అని.. అయితే సమస్యలుంటే అంతర్గతంగా పరిష్కరించుకుంటామని కూడా ఆయన అన్నారు.

## పొటాష్ మైనింగ్ వైపు భారత్ అడుగులు

ఇందులో భాగంగా కీలక ఖనిజ బ్లాకులను క్రమం తప్పకుండా వేలం వేస్తోంది. ఇప్పటివరకు వేలానికి ఉంచిన 55 కీలక ఖనిజ బ్లాకులలో 5 విడతలుగా మొత్తం 34 బ్లాకులను విజయవంతంగా వేలం పూర్తి చేశారు. మఖ్యమైన అంశం ఏమంటే, దేశంలో కీలకమైన ఖనిజ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి కోసం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌ను ప్రారంభించింది. కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి వేలంపాటలలో పరిశ్రమ వాటాదారుల విలువైన భాగస్వామ్యం, ఇతర చొరవలను మంత్రిత్వ శాఖ గుర్తించింది. కాగా, ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ అంశంపై విజయవంతంగా అడుగులు వేస్తోందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## నేడు ఎల్లుండి భారీ వర్షాలు.

ఈదురుగాలులు వీస్తాయి. భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## శ్వేతార్కలో నాగ దండానికి విశేష పూజలు



**కాజిపేట్ మే 27 నమస్తే హైదరాబాద్**
ప్రతి అమావాస్య వలె ఈరోజు కూడా స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ప్రదోషకాల వేళస్వామివారి ఆయుధం అయినటువంటి నాగ దండానికి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుంది. అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

## త్వరలో వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం .

### ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ మే 27 నమస్తే హైదరాబాద్**



వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను విజ్ఞప్తి చేశారు. గత పార్లమెంట్ సమావేశాల్లో సైతం వరంగల్ లో వెల్ నెస్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ త్వరలోనే వరంగల్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారని ఎంపీ వివరించారు. వరంగల్‌తో సహా దేశవ్యాప్తంగా 22 కొత్త సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు అదనపు కార్యదర్శి పోలీ సింగ్ లేఖ రాసారు. ఈ సెంటర్ల పనితీరును ప్రారంభించేందుకు అవసరమైన పోస్టుల సృష్టికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) నుండి ఆమోదం లభించిందని లేఖ లో పేర్కొన్నారు . అయితే, ఈ ప్రతిపాదనను ఆర్థిక అనుమతి కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ (డీఓఈ)కు పంపగా, కొన్ని వివరణలు కోరుతూ ఫైల్ పంపారని ఎంపీకి అదనపు కార్యదర్శి వివరించారు. ప్రస్తుతం ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ స్పష్టీకరణలపై పనిచేస్తోందని ఈ విషయం పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ద్వారా వైద్య చికిత్సలు, వ్యాధి నిర్ధారణ తదితర సదుపాయాలు కలగడంతో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉద్యోగ కుటుంబాలకు వైద్య ఆరోగ్య సంబంధిత సౌకర్యం లభిస్తుందని తెలియజేశారు. జిల్లాలో వెల్ నెస్ సెంటర్ కొరకు కృషి చేస్తున్న ఎంపి డా. కడియం కావ్యకి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కత్తి పట్టుకుని నేరుగా పోలీసు స్టేషన్‌లోకి వచ్చిన యువకుడు

లొంగిపోయాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద బోల్లు మల్లవ్వ(60) అనే వృద్ధురాలిని ఓ యువకుడు అతి దారుణంగా కొబ్బరి బొండాల కత్తి నరికి చంపారు. పోలీస్ స్టేషన్ కూతవేటి దూరంలో జరిగింది ఈ సంఘటన. మహిళను దారుణంగా నరికి చంపుతుండగా అక్కడే ఉన్నవారు నివ్వెరపోయి చూస్తూ ఉండిపోయారు. పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తున్న సమయములో కాపుకాసి, ఎదురు చూసిన దుండగుడు ఒకేసారి ఆమె మీద పడి విచక్షణ రహితంగా నరికి చంపాడు.

హత్య చేసిన వ్యక్తి మహిళకు సమీప బంధువు బొల్లు మనోజ్‌గా పోలీసులు గుర్తించారు హత్య చేసి పోలీసులకు లొంగిపోయాడు. హత్య చేసిన వ్యక్తి గతంలో కూడా ఓ హత్య కేసుతోపాటు పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు శవాన్ని పోస్టుమార్టం కోసం ఏరియా ఆసుపత్రి తరలించారు. భూ వివాదాల కారణంగా నే ఈ హత్య చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

ఇదిలావుంటే, తమకు న్యాయం జరగాలని, హత్య చేసిన వ్యక్తిని మాకు అప్పచెప్పాలని మృతురాలి బంధువులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీసులు ఎంత సముదాయించిన వినలేదు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ హత్య తరువాత గ్రామంలో పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

## నాగారంలో ఘనంగా గుంటకండ్ల సావిత్రమ్మ 12వ వర్ధంతి వేడుకలు



**నాగారం, నమస్తే హైదరాబాద్: (మే 27)**
గుంటకండ్ల సావిత్రమ్మ 12వ వర్ధంతి వేడుకలు మంగళవారం నాగారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సూర్యాపేట తాజా శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సునీత తన తండ్రి రామచంద్రారెడ్డి నాగారం మండల మాజీ వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల రమేష్ రెడ్డి సురేష్ రెడ్డి సునీత మహేష్ రెడ్డి అరుణ కుటుంబ సభ్యులతో కలిసి సావిత్రమ్మ సమాధి వద్ద పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తిరుమలగిరి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుండగానిఅంబయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు కలేట్లపెల్లి శోభన్ బాబు చిప్పలపల్లి సోమయ్య చిరంజీవి కన్నెబోయిన బద్రి మల్లేష్ కన్నేబోయిన బాలమ్మ సైదులు యాదగిరి ఎల్లయ్య బాలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సిఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందించిన ఎంపీ డా. కడియం కావ్య



**ధర్మసాగర్ మే 27 నమస్తే హైదరాబాద్** ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన రాయిళ్ల రాజయ్య కొద్ది నెలల క్రితం వివిధ అనారోగ్య కారణాలతో హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆసుపత్రిలో పెద్ద మొత్తంలో ఖర్చుకాగా వారి పరిస్థితిని మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ మాజీ ఉపముఖ్యమంత్రి,ఎం.ఎల్.ఏ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,60,000/–(లక్ష అరవై వేల)రూపాయల విలువగల సిఎం.ఆర్.ఎఫ్ మంజూరు చేపించగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మండల కేంద్రంలోనీ ఎం.పి.డి.ఓ కార్యాలయ ఆవరణలో సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి.హఫీజ్,చిలుక విన్నూ తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో యోగా ఒక ముఖ్యమైన భాగం

# డాక్టర్ విజయేందర్

**నాగారం నమస్తే హైదరాబాద్: (మే 27 )** సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో యోగా ఒక ముఖ్యమైన భాగం అని వర్ధమానుకోట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ విజయేందర్ అన్నారు. జూన్ 21 న జరగబోయే అంతర్జాతీయ యోగ దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా వర్ధమానుకోట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అధ్వర్యంలో వర్ధమానుకోట గ్రామపంచాయతి ఆవరణలో ఆశ కార్యకర్తలకు, అంగన్వాడీ కార్యకర్తలకు ఇతర గ్రామ వాలంటీర్లకు కామన్ యోగ ప్రోటోకాల్ గురించి మంగళవారం అవగాహన సదస్సు జరిపి, యోగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యం మరియు శ్రేయస్సును మెరుగుపరచడంలో యోగా యొక్క విస్తారమైన సామర్థ్యం గురించి అవగాహన కల్పించడం, మన దేశ పౌరులలో యోగాభ్యాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా ప్రతిసంవత్సరం జూన్ 21వ తేదిన అంతర్జాతీయ యోగ దినోత్సవం జరుగుతుందని తెలియచేశారు.పదవ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మన దేశ ప్రధానమంత్రి సూచించిన థీమ్/నేపథ్యం "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగ" ని ఆసరా చేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలమేరకు 27 మే 2025 నుండి మొదలుకొని 25 రోజుల పాటు దశాబ్ది వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అద్వర్యంలో జరుపటానికి తలపెట్టడం జరిగినదని



అన్నారు.యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే ఈ రోజు నుండి 21 జూన్ వరకు వివిధ వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకొని ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ప్రణవి, సతీష్, యోగ శిక్షకురాలు శిరీష, గ్రామ కార్యదర్శి, అంబేద్కర్, శ్రీనివాసా చారి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా పర్యటనకు వెళ్తున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### శుభాకాంక్షలు తెలిపిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అమెరికా పర్యటనకు వెళ్లనున్న సందర్భంగా హైద్రాబాద్ లోని జూబ్లీహిల్స్ లో వారి నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్,జనగామ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్,మాజీ ఎంపిపి కోల్లురి సోమయ్య,మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి,జిల్లా యువజన నాయకుడు కోతి ప్రవీణ్,నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ వడ్లకొండ వినయ్,మండల యువజన నాయకుడు పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల వ్యాప్తంగా ముందస్తు వర్షాలతో కొనుగోళ్ల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోళ్లు లేక రైతులకు పత్తి విత్తనాలు ఎరువులు అందుబాటులో లేక రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ అన్నారు.మండల కేంద్రంలో సిపిఐ(ఎం) జిల్లా స్థాయి శిక్షణా తరగతుల సందర్బంగా పార్టీ జెండాను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు పార్టీ జెండాను ఆవిష్కరించారు .అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎండి అబ్బాస్ మాట్లాడుతూ, వర్షాల వలన ధాన్యం తడిసి అ ధాన్యంను మిల్లర్లు సరిగా లేవని గిట్టుబాటు ఇవ్వకపోవడంతో రైతున్నలు అ ధాన్యంను పశువులకు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యం నిల్వలపై చెతులెత్తె ప్రయత్నం చేస్తున్నదని,ఎరువుల సబ్సిడీని నిలిపివేసి తెలంగాణపై సవితి




తల్లి ప్రేమను చూపుతుందన్నారు.అపరేషన్ కగర్ ను వెంటనే నిలిపివేయాలని,వెంటనే చర్చలు జరిపి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని కోరారు.మావో నంబాల కేశవరావు ఎన్కౌంటర్ అ తర్వాత మృతదేహాన్ని ఖననం చేయాలన్న కుటుంబానికి ఇవ్వం అనే విధంగా ప్రభుత్వలు ఉన్నాయని అన్నారు .ఆపరేషన్ సింధుర్ గోప్ప పరిణమం.అదే విధంగా అ కేంద్ర పార్టీ వ్యక్తిగత ప్రచారంగా దేశ ప్రజల డబ్బును వృథా చేస్తు కోట్ల రూపాయలను

### పత్తి విత్తనాలు ఎరువులు పంపిణీలో ప్రభుత్వం విఫలం.
### ఆపరేషన్ కగర్ ను వెంటనే నిలిపివేయాలి.
### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్



ఖర్చు చేయడం సిగ్గుచేటన్నారు.అదే డబ్బులను టెర్రరిస్టులను ఎరి వేయడంలో ఖర్చు చేయాలని ,పహల్గం నిందితులను ఇప్పటి వరకు పట్టుకోకపోవడం సిగ్గు చేటని అన్నారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత వస్తువులపై 25 శాతం రుసుం విధించడం దేశ ప్రజలకు ఇబ్బందిగా మారిన మోడీ ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకుండా ప్రచారలకు ఎక్కువ విలువ ఇస్తున్నారని అన్నారు .త్వరలోనే ప్రజల సహకారంతో ప్రభుత్వాల వైఫల్యాలాను ఎండగడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ జిల్లా కార్యదర్శి మొకు కనకారెడ్డి కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య , సాంబరాజు యాదగిరి రాయపర్తి రాజు, రాయపర్తి సోమయ్య ,బొట్ల శేఖర్ మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి నాయకులు రెడ్డి రాజుల నారాయణ,గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ బాధితులకు వెంటనే తగిన సహాయం అందించాలి





**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ రైల్వే స్టేషన్ దగ్గరలోని ఫ్లైఓవర్ స్టెప్స్ సోమవారం సాయంత్రం ఒకసారిగా కుప్ప కూలిపోయాయి. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా ఘటనా స్థలాన్ని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం ఉదయం పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఈ విషయమై మాట్లాడారు. బాధితులకు చికిత్స కోసం తగిన సహాయం వెంటనే అందించవలసిందిగా సూచించారు. ఈ వంతెన నాణ్యత మరియు మెట్ల పునర్నిర్మాణం పైన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి పనులు చేయాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కుక్కల రమేష్, యూసఫ్ , బాకీ, అరుణ్, కిట్టు, హమీద్, ఎజాజ్, శ్రీను ,రాజ పటేల్, చంద్రశేఖర్ ,మధు, రమణ, భరత్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉండడంతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా రేషన్ సరుకు లను వచ్చే నెలలో ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నది. వారం రోజుల నుంచి జిల్లాలో గల పౌరసరఫరాల గోదాముల నుంచి వాహనాల ద్వారా రేషన్ షాపులకు బియ్యాన్ని తరలిస్తున్నారు. మొదట స్టేజ్ 1 గోదాముల నుంచి పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ స్టేజ్ 2 గోదాముల నుంచి రేషన్ షాపులకు సన్న బియ్యాన్ని రవాణా చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 2,20,326 వివిధ రకాల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో ఆహార భద్రత కార్డులు 2,07,898, అంత్యోదయ అన్న యోజన కార్డులు 12,269, అన్నపూర్ణ కార్డులు 155 ఉన్నాయి. వీటి ద్వారా 6 లక్షల 27 వేల మంది వినియోగదా రులు ప్రతీ నెల లబ్ధి పొందుతున్నారు. మూడు నెల లకు సంబంధించి 12,600 మెట్రిక్ టన్నుల కోటాను ప్రభుత్వం కేటాయించింది. కుటుంబంలో ఉన్న ప్రతీ ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ప్రభుత్వం రేషన్ బియ్యం అందజేస్తున్నది. గతంలో వినియోగదారులకు దొడ్డు బియ్యాన్ని సరఫరా చేయగా, ఎన్నికల సంద ర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తోంది. వచ్చే వర్షాకాలంలో భారీ వర్షాలు దేశవ్యాప్తంగా పడతాయని వాతావరణ కేంద్రం అధికారులు సూచించిన మేరకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకే నెలలో మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని, గోధుమలు, చక్కెర ఇవ్వాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తమకు ఒక నెల అవకాశం ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. జూన్ మాసా నికి సంబంధించి ఆ నెల కోటాను విడుదల చేస్తామని, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని జూలైలో ఇస్తామని వారు కేంద్రానికి లేఖ రాశారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ససేమిరా అనడంతో విధిలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని జూన్‌లోనే ఇవ్వాలని నిర్ణయించింది. ఆ మేరకు పది రోజుల నుంచి స్టేజ్ 1 నుంచి స్టేజ్ 2 గోదాములకు, అక్కడి నుంచి రేషన్ షాపులకు బియ్యా న్ని సరఫరా చేస్తున్నారు. రెండు రోజులుగా జిల్లాలో అడపాదడపా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బియ్యం రవాణా చేసేటప్పుడు బియ్యం తడవకుండా ఉండేం దుకు లారీలు, వ్యాన్లపై తాటిపత్రిలు, కవర్లు కప్పి సరఫరా చేస్తున్నారు. ప్రతీ రేషన్ షాపు ముందు జూన్, జూలై, ఆగస్టు మాసాలకు సంబంధించి ఒకే సారి రేషన్ సరుకులను అందజేస్తున్నట్లు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రతీ నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తుండగా, మూడు నెలల రేషన్ సరుకులను ఒకే నెలలో సరఫరా చేస్తున్న దృష్ట్యా జూన్ 1 నుంచి నెలాఖరు వరకు సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది-సామినేని ప్రమీల రమేష్



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల సెనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వారు సందర్భంగా మాట్లాడుతూ, సృష్టిలో అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. కోదాడ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సయ్యద్ బాబా పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్థానిక శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమెపాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అన్యం పుణ్యం తెలియని దివ్యాంగుల మధ్య బాబా పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. బాబా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరుపేదలను ఆదుకుంటూ తన దయాగుణాన్ని చాటుకుంటన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే వేడుకలకు లక్షల రూపాయలు ఖర్చు చేసే దానికంటే దివ్యాంగులకు ఒక రోజు అన్నదానం చేయటం ఎంతో పుణ్యమని తెలిపారు. కోదాడ ప్రాంతంలో శుభకార్యాలయాలను దివ్యాంగుల మధ్య జరుపుకుంటే వారికి ఒకరోజు భోజనం పెట్టే వారవుతారని అది పుణ్యకార్యము అని తెలిపారు. అలాగే అన్నదాత సైడ్ బాబా మాట్లాడుతూ తన సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తూ నిరుపేదలను ఆదుకుంటున్నానని అలాగే దివ్యాంగుల ఆశ్రమ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు మదర్ సాహెబ్, తిప్పిరి శెట్టి సుశీల రాజు, కైలాస్వామినాయక్, ఎస్.కె నజీర్, ఆశ్రమం నిర్వాహకులు శనగల రాధాకృష్ణ సిబ్బంది, దివ్యాంగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రజకుల విద్యుత్ పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి



నమస్తే హైదరాబాద్ : నేరేడుచర్ల రజకుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం చేపట్టిన 250 యూనిట్ల ఉచిత కరెంట్ పెండింగ్ బిల్లులు తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలిటిబ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. రజక కుటుంబాలకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రజకుల ఇస్త్రీ మరియు వాషింగ్ మిషన్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసిందని అట్టి పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, రజకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రజక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారికి రూపాయలు 5 లక్షల నుండి 10 లక్షల వరకు గ్యారెంటీ లేని రుణాలు అందించాలని కోరారు. రజక వృత్తిలో కూడా కార్పొరేట్ సంస్థలు దూరి రజక వృత్తిని చిన్న భిన్నం చేసే పరిస్థితి రాబోతుందని వారు వాపోయారు. గత ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా అన్ని మున్సిపల్ కేంద్రాల్లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో అదునాతన విధానంతో దోబీఘాట్ నిర్మాణానికి పూనుకుందని ప్రభుత్వ మారడంతో వాటి నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని వాటి నిర్మాణం పూర్తి చేయాలని, అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కావడం వలన బట్టలు ఉతుక్కోవడానికి రజకులు నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ధోబిఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ



ఎంఎస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరు సోమన్న మాదిగ

మాదిగ జాతికి దక్కిన గౌరవం

అట్టడుగు వర్గాల ప్రజల ఆత్మ గౌరవానికి సూచిక

సామాజిక ఉద్యమకారులకు దక్కిన గౌరవం

రాజీలేని త్యాగనిరతికి దక్కిన గౌరవానికి ప్రతీక

అలుపెరుగని సామాజిక విప్లవకారుడు మందకృష్ణ మాదిగ

ఎం ఎస్ పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ



నాగారం నమస్తే హైదరాబాద్: (మే 27) భారతదేశంలో మూడు దశాబ్దాల సుదీర్ఘ సామాజిక ఉద్యమంతో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణతో పాటు దళితులు,చిన్న పిల్లలు, వృద్ధులు వితంతువులు,వెనుకబడిన వర్గాల తరపున పోరాడి అనేక ఫలితాలు సాధించిన సామాజిక విప్లవకారుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అని ఎమ్మెస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరు సోమన్న మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ మానవ వ్యవహారాల విభాగంలో ఇటీవల పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన విషయం విధితమే. మందకృష్ణ మాదిగకు మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్రపతి భవన్ న్యూఢిల్లీలో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా యావత్ మాదిగ జాతి ఆనందోత్సవాలలో మునిగితేలారు. ఈ సందర్భంగా ఎంఎస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరు సోమన్న మాదిగ మాట్లాడుతూ మాదిగ అంటేనే అంటరాని వారిగా చూస్తూ అడుగడున కుల వివక్షతను ఎదుర్కొంటూ మాదిగ అని చెప్పుకోవడానికి భయపడుతున్న రోజుల్లో మాదిగ జాతి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటచెప్పిన మహా ఘనుడని,అలుపెరుగని పోరాట ధీరుడు అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గత మూడు దశఅబ్దాలుగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషికి ఫలితంగా భారతదేశ అత్యున్నత పురస్కారం పొందుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నపిల్లల గుండె ఆపరేషన్ కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొచ్చిన ఘనత మందకృష్ణ మాదిగదని,భర్త లేని మహిళల కోసం వితంతు పెన్షన్, వృద్ధాప్యంలో కన్న బిడ్డలే తన తల్లిదండ్రులను వదిలేస్తున్న క్రమంలో అది చూసి చలించి వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులకు కూడా పెన్షన్ కావాలని పోరాడిన మహనీయుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. కులాలు మతాలకు అతీతంగా ఎక్కడ సమస్య ఉంటే అక్కడ నిలబడి పోరాడి విజయం సాధించిన అలుపెరుగని పోరాట కెరటం అని అన్నారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు పొందుకోవడం మాదిగ జాతికి దక్కిన గౌరవం అని,అట్టడుగు వర్గాల ప్రజలకు దక్కిన గౌరవం అని,సామాజిక ఉద్యమకారులకు దక్కిన గౌరవానికి సూచిక అని, రాజీలేని త్యాగనిరతికి దక్కిన గౌరవానికి ప్రతీక అని అన్నారు.

వెనుకబడిన వర్గాల తరపున పోరాడి అనేక ఫలితాలు సాధించిన సామాజిక విప్లవకారుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అని అన్నారు.

ఇప్పటివరకు అనేక మందికి పద్మ అవార్డులు దక్కవచ్చు కానీ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం ప్రత్యేకతను సంతరించుకుంది. త్యాగం ఎప్పుడైనా విలువను పొందుతుందని మందకృష్ణ మాదిగ చేసిన సేవలను కొనియాడారు.

# మహానాడు ఒక చారిత్రక రాజకీయ వేడుక.



తెలుగు దేశం పార్టీ నేతలు, శ్రేణులు పెద్ద పండగగా భావించే మహానాడు కడప గడపలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం చంద్రబాబు పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆ తర్వాత మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపనతో మహానాడు వేడుక లాంఛనంగా ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ విదేశాల నుంచి టీడీపీ శ్రేణులు హాజరయ్యారు.తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడుకు జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మహానాడును ఒక చారిత్రక రాజకీయ వేడుకగా పవన్ కళ్యాణ్ అభివర్ణించారు. మహానాడు%ొ% ఈ పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది 'తెలుగు దేశం' పార్టీనే అని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడిపోయిందన్నారు పవన్. ప్రతి ఏటా జరిగే మహానాడు వేడుక పండుగ లాంటిదన్నారు.కడప సీకే దిన్నె వేదికగా టీడీపీ మహానాడు మొదటి రోజు అట్టహాసంగా జరిగింది. మహానాడు ప్రారంభంలో పహల్గామ్ మృతులకు, వైసీపీ హయాంలో చనిపోయిన టీడీపీ కార్యకర్తలు నేతలకు కొద్దిసేపు మౌనం పాటించారు. టీడీపీ ఆవిర్భావం, పాలనలో ఏపీ సాధించిన విజయాలు, భవిష్యత్ పరిణామాలపై రేపటి మహానాడులో చర్చించారు. రాయలసీమ గడ్డపై%ొ% కడపలో అంగరంగ వైభవంగా జరిగే మహానాడు చారిత్రక రాజకీయ పండుగగా పునరుద్ఘాటించారు. ఈ శుభవేళ తన పక్షాన, జనసేన పార్టీ పక్షాన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌లకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. పసుపు వర్ణంతో ముస్తాబైన మహానాడు ప్రాంగణం శోభాయమానంగా కనువిందు చేస్తోందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీకి శుభాభినందనలు తెలిపారు. ప్రజాసేవ, ప్రజా ప్రయోజనమే పరమావధిగా జరుగుతున్న ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయని కొనియాడారు. కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై ఈ మహానాడులో చర్చించి అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ పసుపు వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



# ఎంత దారుణం.! భవనం పైకప్పుకు సొంత బిడ్డను వేలాడదీసిన తల్లి.

గుజరాత్‌లో జరిగిన ఒక దిగ్భ్రాంతికరమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. సోమవారం(మే 26) సాయంత్రం 7:30 గంటల ప్రాంతంలో, రాజ్‌కోట్‌లోని గోకుల్ధామ్ సొసైటీలోని ఒక భవనం పైకప్పు నుండి ఒక తల్లి తన బిడ్డ వేలాడుతూ కనిపించింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నగరంలో తీవ్ర కలకలం రేగింది. ఈ మొత్తం సంఘటన గురించి తెలిసి స్థానికులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.వైరల్ అవుతున్న వీడియోలో కోపంతో ఉన్న తల్లి తన బిడ్డను భవనం పైకప్పు నుండి తలక్రిందులుగా వేలాడదీసింది. ఆ పిల్లవాడి తండ్రికి ఈ మొత్తం సంఘటన గురించి తెలియగానే, అతను వెంటనే బిల్డింగ్‌పైకి వెళ్లి వేలాడుతున్న పిల్లవాడిని లాగి అతని ప్రాణాలను కాపాడుకున్నాడు. అందిన సమాచారం ప్రకారం, ఆ మహిళ తన పొరుగువారితో ఏదో విషయంలో వాగ్వాదానికి దిగింది. దీంతో ఆ పిల్లవాడిని భయపెట్టడానికే ఇలా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. ఈ మహిళ కుటుంబం ఒక సంవత్సరం నుండి ఈ ఇంట్లో నివసిస్తున్నారు. వారు అద్దెకు ఉంటున్నారు. వలస వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. కాగా, భార్యాభర్తల మధ్య వివాదంపై పోలీసు దర్యాప్తు చేపట్టారు. మాలవీయనగర్ పోలీసులు భార్యాభర్తల వాంగ్మూలాలను కూడా నమోదు చేశారు. ఈ సంఘటనతో పొరుగువారు కూడా షాక్ అయ్యారు. ఆ సంఘటన తర్వాత, ఇంటి యజమాని అయిన మహిళ కూడా పరిగెత్తుకుంటూ వచ్చింది. ఆ మహిళకు ఇల్లు ఖాళీ చేయమని నోటీసు ఇచ్చారు.

## సమ్మర్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ : పొకూరీ మాల్యాద్రి, మండలం లోని అయ్యావారిపల్లి గ్రామంలో సీడీపీఓ శర్మిష్ట అధ్యక్షతన11 నుంచి18 ఇయర్స్ బాల బాలికలకు సమ్మర్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా 8 విడత సెషన్ అయినటువంటి సైబర్ నేరాలు ,ఆన్లైన్ భాధ్యత గురించి అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శర్మిష్ట సూపెర్వైజర్ సునీత , ఎం ఎస్ కె ప్రసన్న, ఆయాలుచంద్రక్షల, శిరీష పాల్గొన్నారు.

## మహానాడుకు హాజరైన గంధం, తిరువాయిపాటి, పాపిరెడ్డి



నమస్తే హైదరాబాద్ : కడప గడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు పెదకూరపాడు నియోజకవర్గం నుండి అచ్చంపేట మండలం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు గంధం కోటేశ్వరరావు, తిరువాయిపాటి ఆంజనేయులు, డీసీ చైర్మన్ పాపిరెడ్డి మంగళవారం హాజరయ్యారు సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులు అక్కడే ఉండి సభలకు హాజరవుతున్నట్లు ఫోన్ ద్వారా మీడియాకి తెలిపారు మహానాడు మొదట రోజు విజయవంతం అవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు

## లారీ ఢీ -ఇద్దరు మృతి

నమస్తే హైదరాబాద్ : మండలం లోని మోచర్ల గ్రామం నేషనల్ హైవే 16 పై మోచర్లనకు చెందిన గుద్దేటి రమాదేవి వయస్సు 45 సంవత్సరాలు , దాసరి మమత వయసు 30 సంవత్సరాలు వారి ఇరువురు వాళ్ళ ఇంటి నుండి పోలేరమ్మ ఆలయానికి ఎన్ హెచ్ 16 నడుచుకుంటూ వెళుచుండగా వెనక నుండి లారీ ఏపీ39 యు ఎఫ్ 8499 డ్రైవర్ అతివేగముగా ఢీకొనడంతో మృతి చెందారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కలియక





నమస్తే హైదరాబాద్ : , ,కడపలో జరుగుతున్న మహానాడు- 2025 కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గం ఇన్చార్జి, ప్రభుత్వం విప్, కంచర్ల శ్రీకాంత్ కలిసి పలు విషయాలను చర్చించుకున్నారు.

## నెల రోజుల్లో కొత్త అక్రిడిటేషన్లు తక్షణమే ఉన్న కార్డుల గడువు పొడిగింపు కు ఉత్తర్వులు



నమస్తే హైదరాబాద్ :
ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా హామీ
వచ్చే నెల రోజులలోగా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఉన్న కార్డులు రెన్యువల్ చేస్తామని ఐ అండ్ పి ఆర్ డైరెక్టర్ హిమాన్స్ శుక్లా చెప్పారు.
అక్రిడేషన్ల గడువు పొడిగింపు, కొత్త కార్డులు మంజూరు తదితర అంశాలపై మంగళవారం మధ్యాహ్నం సమాచారం శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లాని ఏపీయూడబ్ల్యూజే నాయకులు కలిశారు. ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ ల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో వాటిని తక్షణమే రెన్యువల్ చేయాలని, ఈనెల 30,31 తేదీలు ఆర్టీసీ కి సెలవు దినాలు అయినందున తక్షణమే బస్ పాస్ లు రెన్యువల్ కు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మరోసారి అక్రిడిటేషన్ పొడిగింపు కు అవకాశం లేకుండా రెగ్యులర్ గా ఇచ్చే కొత్త అక్రిడేషన్ల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని డైరెక్టర్ ను కోరారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఈ రోజే అక్రిడిటేషన్ల గడువు పొడిగింపు ఫైలు పంపిస్తామని చెప్పారు. అలాగే జర్నలిస్టులు ఇబ్బంది పడకుండా ఈనెల 30వ తేదీ లోపే బస్ పాస్ లు రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు రెండు లేక మూడు నెలల కాలానికి అక్రిడేషన్లను రెన్యువల్ చేస్తామని, అయితే ఈలోపే రెగ్యులర్ అక్రిడేషన్ల ప్రక్రియ కూడా నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అక్రిడేషన్లపై నియమించిన మంత్రుల కమిటీ కూడా దీనిపైన ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపిందని, త్వరలో నే అక్రిడిటేషన్ కమిటీ జీవో వెలువడుతుందని శుక్లా తెలిపారు. డైరెక్టర్ ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ కమిటీ అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్, కార్యదర్శి దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ఐజేయూ సభ్యులు షేక్ బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్ రఘు, జి రామారావు, ఎం కోటిరెడ్డి పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### తక్షణ సహాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్





నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ దర్గా వద్ద అగ్నికి ఆహుతైన దుకాణదారు లను, చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ తెలిపారు. మంగళవారం బాధితులను కలిసి పరామర్శించి స్వయంగా ఆర్థిక సహాయం అందజేసిన సందర్భంగా మాట్లాడారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూజా సామాగ్రి మొత్తం దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లిందని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని సంఘటన స్థలం నుండే జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. ఇదే విషయమై రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు.తక్షణ సహాయం క్రింద స్వయంగా బాధితులు ఎస్ కే భాష , ఎస్.కె అబ్దుల్ రహమాన్, బానోతు సైదాలకు ఒక్కొక్కరికి రూ 5 వేలు, సపావత్ నంద కు రూ 3 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో నీమా నాయక్, షరీఫ్, బుల్లబ్బాయి, రాము శోభన్, ప్రేమ్ కుమార్, శ్రీను, కిషన్, నాగేందర్, విక్రమ్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం నేతన్న సంక్షేమం కోసం ప్రవే శపెట్టిన సంక్షేమపథకాలను మరమగ్గాల కార్మి కులతోపాటు అర్హులైన అనుబంధంగా కార్మికు లు సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు కోరారు. సిరిసిల్ల అర్బ న్ పరిధిలోని చంద్రంపేట గ్రామంలోని పద్మ శాలీ సంఘ భవనంలో మంగళవారం ప్రభు త్వ జిల్లా వైద్యశాలలోని మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్, చేనేత జౌళి శాఖలు సం యుక్తంగా మనోవికాస సదస్సును ఏర్పాటు చేసి మరమగ్గాల కార్మికులతో పాటు వారి కుటుంబాలకు మానసిక స్థితిగతులపై అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రైన ఏడీ రాఘవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క కార్మికుడు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి లోకి రావాలన్నారు. కార్మికుల కోసం ప్రభుత్వం వస్త్ర పరిశ్ర మల కోసం మహిళాశక్తి చీరలను ప్రత్యేక పథకంగా ఏర్పా టుచేసిందన్నారు. చేతినిండా పనికల్పించే ఉద్దేశ్యంతో వెల్ఫే ర్ డిపార్ట్మెంట్, సర్వశిక్ష అభియాన్ స్కూల్ యూనిఫాం లతో పాటు మరికొన్ని ప్రైవేటు వస్త్రాలను తయారు చేసేం దుకు ఆర్డర్లను కూడా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం గా ఉందన్నారు. నిరంతం పని కల్పించేందుకు కృషి చేస్తు న్నామన్నారు. కార్మికల సంక్షేమ కోసం ఏర్పాటు చేసిన త్రిఫ్ట్ పథకం, నేతన్న బీమాలాంటి పథకాలను అమలు చేస్తున్నా మన్నారు. సైకాలజిస్ట్ పున్నంచందర్ మాట్లాడుతూ ఆత్మహ త్యల సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కెండేయులు, జక్కని దేవదాస్, కొండ ఉమ, బూర శ్రీమతి, మ్యాన బాలకిషన్, కోడం శ్రీనివాస్, పులి మహేం దర్, మ్యాన వేణు తదితరులు పాల్గొన్నారు.

## లగేజీ వాహనాలలో ప్రయాణీకులను తరలిస్తే చర్యలు తప్పవు



నమస్తే హైదరాబాద్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాలతో తనిఖీలు చేపట్టిన తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీసులు లగేజీ వాహనాలలో ప్రయాణీకులను తరలిస్తే చర్యలు తప్పవని తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ సి.ఐ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాలతో తనిఖీలు చేపట్టిన తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీసులు వంగనూరు క్రాస్ వద్ద ఈరోజు తనిఖీలు చేపట్టారు. కడప జిల్లా పోలతలకొండ నుంచి కర్నూలు జిల్లా పత్తికొండకు లగేజీ వాహనంలో 20 మంది ప్రయాణీకులను తీసికెళు _న్నట్లు సి.ఐ గుర్తించారు. లగేజీ వాహనాలలో ప్రయాణం సురక్షితం కాదని..వారందరిని అటుగా వెళుతున్న ఎపియస్ ఆర్టిసి బస్సుకు ఎక్కించి పంపారు. సదరు లగేజీ వాహనాన్ని సీజ్ చేసి తదుపరి చర్యలు కోసం ఎంవిఐ కు పంపామని సి.ఐ తెలిపారు.

## పూడికను తొలగించరా సార్ గారండి..



నమస్తే హైదరాబాద్ : స్థానిక ఆర్టీసి డిపో ఆవరణంలో ఉన్న మురుగు కాలువలో పూడికను తీశారు. నేటికీ ఐదు రోజులు అయినప్పటికీ పూడికను తొలగించలేదు. డిపోకు ప్రతినిత్యం వందల మంది ప్రయాణికులు రాకపోకలు చేస్తుంటారు. ఈ వైపున రాకపోకలనుచేయాలంటే ముక్కులు మూసుకొని వెళ్లాల్సి వస్తుందనీ పలువురు వాపోతున్నారు. ట్రాఫిక్ సిఐ శ్యాం ప్రసాద్ తో సమస్యను ప్రస్తావించగా మున్సిపల్ సిబ్బందితో పూడికను తొలగిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూడికను తొలగించే విధంగా చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## డీలర్ ఇంటి వద్ద రేషన్ ఎమ్మార్వో డానియల్




నమస్తే హైదరాబాద్ : వచ్చేనెల ఒకటో తేదీ నుండి ఐదో తేదీ వరకు డీలర్ ఇంటి వద్ద రేషన్ ఇవ్వడం జరుగుతుందని అమరావతి తాసిల్దార్ మీసాల డేనియల్ మంగళవారం తెలిపారు ప్రభుత్వం ఎండియు వాహనాలను నిలిపివేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డీలర్ వద్ద నిత్యవసర సరుకులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు అంత్యోదయ కార్డులకు 30 కేజీల బియ్యం ఇవ్వటం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు నియోజకవర్గ హెడ్ కోటర్ పెదకూరపాడు మండల ఎమ్మార్వో ధనలక్ష్మి కూడా విషయాన్ని ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్టు తెలిపారు

# మేటీలకు టెక్నికల్ అసిస్టెంట్లకు కంప్యూటర్ ఆపరేటర్లకు కాసుల పంటగా మారిన ఉపాధి హామీ పథకం

నమస్తే హైదరాబాద్ : మండల కేంద్రమైన ఉలవపాడు లో కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంలో నూతనముగా ఎన్నుకున్న మేటీలు వారి ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారని. వారి వద్ద పనులకు వెళ్తున్న ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి శనివారం. రూ ?100 చెల్లించకపోతే మస్టర్లు వెయ్యలేమంటూ బెదిరించి మరి డబ్బులు వసూలు చేస్తున్నారని. అధికారాన్ని అడ్డం పెట్టుకుని. ఉపాధి హామీ పనికి హాజరు కాని వారిని కూడా. పనికి హాజరవుతున్నట్టు ఉపాధి హామీ పనుల వద్ద మేటీలు ప్రతిరోజు సుమారు 20 మంది పేర్లు నమోదు చేస్తూ ప్రభుత్వ ధనాన్ని లూటీ కొడుతున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎదురు తిరిగితే మిమ్ములను కూడా ఉపాధి హామీ పనుల నుండి తొలగిస్తామని అధికారం మాదని ఇష్టం వచ్చినట్టు చేస్తామని ఉపాధి హామీ పనుల వద్ద మేటీలు బెదిరిస్తున్నారని. గత రెండు రోజుల క్రితం. ఉలవపాడు గ్రామంలోని వరదాయమ్మ నగర్,ఆది ఆంధ్ర కాలనీకి చెందిన ఉపాధి హామీ కూలీలు అంబేద్కర్ నగర్ కు చెందిన ఒక సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడిని తీసుకుని ఉలవపాడు మండల ఉపాధి హామీ అధికారి. షేక్ అబ్దుల్లా ను కలిసి మేము ప్రస్తుతం చేస్తున్న మేటీలు. చింతల రవి. దార్ల వెంకటేశ్వర్లు. అనువార్లను వెంటనే ఉపాధి హామీ మేటీల పని నుండి వారిని తొలగించి మేము సొంతంగా ఎన్నుకున్న మేటీలను చేర్చుకోవాలని వారు ఫిర్యాదు చేశారు. కానీ ఉలవపాడు మండలంలో ఉపాధి హామీ పనులలో ఎవరికి చెందవలసిన వాటా వారికి చెందుతూ ఉండటంతో మండల ఉపాధి హామీ కార్యాలయానికి ఎన్ని ఫిర్యాదులు వెళ్లినా కూడా మండల ఉపాధి హామీ అధికారి ఏపిఓ పట్టించుకోవడంలేదని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . నూతనముగా ఉపాధి హామీ పనికి సంబంధించి ఉపాధి హామీ కార్యాలయంలో నమోదు చేయించుకోవాలంటే. అక్కడ కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న ఆమెకు అక్షరముల 500 రూపాయలు లంచం ఇవ్వవలసిందే అని వారు అంటున్నారు వంద రోజులు ఉపాధి హామీ పనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని. దేశంలోనే కాదు అన్ని రాష్ట్రాల్లో కూడా వలస కూలీలు లేకుండా వచ్చి ఇంటిలో పేదవాడి తరఫునుండే విధంగా చెయ్యాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం వంద రోజులు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ మండల కేంద్రమైన ఉలవపాడు లో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని కందుకూరు శాసనసభ్యులు.ఇంటూరి నాగేశ్వరావు. దృష్టికి కూడా తీసుకువెళ్లామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . మేటీలు



ఉపాధి హామీ పనుల వద్ద మేటిల పేరు ఒకరిది పెత్తనం మరొకరిది చోద్యం చూస్తున్న అధికారులు నిమ్మకు నీరెక్కినట్టు వ్యవహరిస్తున్న అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు. టెక్నికల్ అసిస్టెంట్లు ల చేతివాటం నిబంధనలకు నీళ్లు చల్లిన పని ప్రాంతంలో నేమ్ బోర్డులు. నాపరాళ్ళు. అవినీతి కి అంతు లేదు ఉపాధి హామీ పని ప్రాంతంలో టెంట్లు. మెడికల్ కిట్లు. కనుచూపుమేరలో కనిపించదు అసిస్టెంట్లు. మేటీలు ఆడించే ఆట పాడించే పాట.పని కావాలని కోరిక తే పైకం ఇచ్చుకోవాల్సిందే వయస్సు నిమిత్తం లేకుండా అందరికీ పని కనిపిస్తున్న వైనం.జాబ్ కార్డు ఇక్కడ. పని అక్కడ. మాస్టర్లు వేయడం సెరి సగం పంచుకోవడంతూ తూ మంత్రంగా అధికారుల తనిఖీలు పై అధికారుల ఆశీస్సులు.గుట్టు చప్పుడుగా ఉపాధి హామీ గ్రామ సభలు.ఆమోదం ఒకచోట పనులు చేసేది మరొక చోట కనిపించని ఉపాధి హామీ వివరాల బోర్డులు.కాగితాలకే పరిమితి. సహ చట్టాన్ని నీరు కారుస్తున్న అధికారులు.వామపక్షాలు పోరాట ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ పథకం నీరు కారుస్తున్నారని పలువురు ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తెనాలి 2 టౌన్ సిఐ 3 టౌన్ సీఐలను సస్పెండ్ చెయ్యాలి.... గార్లపాటి దాసు.

తెనాలి 2 టౌన్ సిఐ.3 టౌన్ సీఐలను సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బుల్ చైర్మన్ గార్లపాటి దాసు డిమాండ్ చేసినారు. మంగళవారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత. యువకుల పైన పట్టపగలు 2 టౌన్ సిఐ రాములు నాయక్ 3 టౌన్ సిఐ రమేష్ బాబు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసేలా నడిరోడ్డుపై ప్రజలు చూస్తుండగానే అరికాళ్ళపై లాఠీలతో కొట్టడమే కాకుండా ఒక సీఐ బూట్ కాలితో తొక్కి పెట్టగా మరో సీఐ కొట్టడం థర్డ్ డిగ్రీ పద్ధతులు చట్ట విరుద్ధం. నేరం చేస్తే న్యాయస్థానాలకు అప్పు చెప్పాలి గాని ఇంత క్రూరంగా కొడతారా. కొట్టే హక్కు మీకు ఎక్కడిది. దళిత యువకులపై అక్రమ కేసు పెట్టిన కానిస్టేబుల్ కన్నా చిరంజీవి (%ూజ చీూ% 6068) ను కూడా సస్పెండ్ చేసి కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లేకుంటే జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు మరియు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని గార్లపాటి దాసు తెలిపినారు.



## సైబర్ నేరాల పైన ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి... మహిళా పోలీస్ గిరిజ


## యోగ మన దైనందిన జీవితంలో భాగం కావాలి! సూపర్వైజర్ ప్రభావతి




నమస్తే హైదరాబాద్ : మండల పరిధిలోని పందలపాడు గ్రామ సచివాలయం పరిధిలోని అంగన్వాడి కేంద్రం లో కిషోరి వికాసం లో భాగంగా సైబర్ నేరాలు , దైనందిన జీవనంలో యోగా యొక్క ప్రాధాన్యత మీద అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది.

ఇందులో భాగంగా మహిళా పోలీసు గుండ్ల గిరిజ గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామ ప్రజలకు సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు విరివిగా జరుగుతున్నాయని దీని గురించి అందరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఏదైనా తెలియని నంబర్ల నుంచి గానీ,తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ లు వచ్చినపుడు స్పందించ వద్దని, మరియు ఎలాంటి ఓటిపిలు చెప్పవద్దని తెలిపారు.

అంతకాకుండా మీయొక్క ఆధార్ నంబర్ మరియు పాన్ నెంబర్ ను ఎలాంటి యాప్ లలో ఎంటర్ చేయవద్దని చెప్పారు. సైబర్ నేరాల ద్వారా కోట్ల రూపాయలు నష్టం జరుగుతున్న విషయం అందరూ తెలుసుకోవాలని చెప్పారు. అంతేకాకుండా ఆన్లైన్ బెట్టింగులు ఆడవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో దైనందిన జీవితంలో యోగ ప్రాధాన్యత ను వివరించారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని చెప్పారు.యోగ వలన మనసు ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. కావున ఈ ఉరుకుల పరుగుల జీవితంలో అందరూ మనసు మరియు శారీరక ఆరోగ్యం కోసం యోగా చేయాలని కోరారు.




వరల్డ్ విజన్ మేనేజర్ యేసయ్య , పంచాయతీ సెక్రెటరీ సిహెచ్. స్వప్న , అంగన్వాడీ టీచర్ లు, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం



నమస్తే హైదరాబాద్ : కడప గడపలో తెలుగుదేశం పార్టీ వైభవంగా నిర్వహిస్తున్న మహానాడు తొలిరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మహానాడు వేదికపై ఆయన ఎమ్మెల్యేలతో భాష్యం సంస్థల అధినేత భాష్యం రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు

## కడప గడప సాక్షిగా వెన్నకి చంద్రబాబు పదవి ప్రకటించాలి





నమస్తే హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన వెన్న సాంబశివరెడ్డికి కడప గడప తెలుగుదేశం పార్టీ మహానాడు సాక్షిగా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు గుంటూరు జిల్లా మిర్చి యార్డ్ మార్కెట్ చైర్మన్ నామినేటెడ్ పదవి వెంటనే ప్రకటించాలని ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్యాడర్ ప్రజలు బహిరంగంగానే అంటున్నారు కడపలో జరుగుతున్న మహానాడులో వెన్న సాంబశివరెడ్డి పార్టీలో కొనసాగుతున్న సీనియార్టీని గౌరవించి చంద్రబాబు పదవి ప్రకటించి వెన్న గౌరవం కాపాడాలని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన నాయకులు ఎమ్మెల్యేలు మంత్రులు తదితరులు అనేకమార్లు మీడియాతో తెలియజేశారు ఇకనైనా చంద్రబాబు ఆలస్యం చేయకుండా వెన్నాకి వెంటనే పదవి ఇవ్వాలని వారు అంటున్నారు

## ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన ఎంపీడీవో పార్వతి :



నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ అమరావతి మండలం అమరావతి గ్రామపంచాయతీ లో జరుగుతున్నా ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం పరిశీలించారు అమరావతి మండలం ఎంపీడీవో పార్వతి ఈ సందర్భంగా కూలీలతో మమేకమై పనులలోనున్న సాధక బాధకాల గురించి మాట్లాడారు ఉపాధి శ్రామికులకు తగిన సలహాలు , సూచనలు తెలియజేశారు పనిచేసేటప్పుడు జాగ్రత్త వహించాలని తెలిపారు

## కావలి, ఉదయగిరి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కాకర్లసురేష్ టీ ముచ్చట్లు



నమస్తే హైదరాబాద్ : , ,కడపలో జరుగుచున్న మహానాడు మహోత్సవ సంబరాలకు వెళ్తూ మధ్య మార్గంలో ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరు మండలం లోని నందిపాడు గ్రామము వద్ద ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ , టిడిపి నాయకులు, కార్యకర్తలతో తో కలిసి టీ తాగుతూ సందడి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేశారు.

## మహానాడులో కొమ్మాలపాటితో మాట్లాడుతున్న లోకేష్



నమస్తే హైదరాబాద్ : మహానాడు లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట మంత్రివర్యులు నారా లోకేష్ తో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఏదో సీరియస్గా గుసగుసలు చెవిలో చెప్పారు లోకేష్ కొమ్మాలపాటి భుజం మీద కండువా సరిచేస్తూ కనిపించారు ఈ దృశ్యం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని ఆకర్షించింది

## ఇళ్ల స్థలాల కై జూన్ 2న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ..



నమస్తే హైదరాబాద్ : ,కూటం ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలలో భాగంగా పేదలందరికీ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జూన్ రెండవ తేదీ మండల కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరుగుతుందని సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జూన్ 2వ తేదీ నిరసన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పి.మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఇచ్చిన హామీలల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలం చెందిందని ఆయన అన్నారు. పేదలకు గృహ నిర్మాణానికి సంబంధించి కావలసిన మెటీరియల్స్ అధిక రేట్లు ఉండటంతో పేదలు గృహ నిర్మాణం చేపట్టడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున ప్రభుత్వం గృహ నిర్మాణానికి మంజూరు చేశారు నిధులు ఒక గృహానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినా సూపర్ సిక్స్ పథకాలు ఇంతవరకు అమలు చేయడం లేదని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలందరికీ స్థలాలు పంపిణీ చేస్తామని, మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం, ప్రతి రైతుకి 20వేల ఆర్థిక సహాయం, నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు సంవత్సరానికి 1500 సహాయం ఇలా అనేక ప్రకటన చేసి అధికారంలోకి వచ్చి ఇంతవరకు హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి,వై. ఆనందమోహన్, నాయకులు లక్ష్మీనారాయణ, ఉప్పుటూరు మాధవరావు, సిహెచ్ దుర్గాప్రసాద్, పి కోటేశ్వరరావు, యనమల కొండయ్య, బాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ : , పట్టణంలోని యానాదిపాలెంలోసీడీపీఓ శర్మిష్ట అధ్యక్షతన11 నుంచి 18 ఇయర్స్ బాల బాలికలకు సమ్మర్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా 8 వ విడతసెషన్ అయినటువంటి సైబర్ నేరాలు ఆన్లైన్ భాధ్యత గురించి అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమం లో సూపెర్వైజర్ ఎల్ లక్ష్మీదేవి, అంగన్వాడి కార్యకర్త బి.పద్మావతి, ఎం ఎస్ కె పి. అమృత వాణి, ఆయా టి.హేమ, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టా బంగారు రెడ్డి, కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ ది వి శివరాం

నమస్తే హైదరాబాద్ : ఉలవపాడు మండల కరేడు గ్రామ తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు,కరేడు గ్రామా మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిట్టా బంగారు రెడ్డి, అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఆయన కుటుంబన్ని

పరామర్శించిడానికి వచ్చిన మాజీ ఎం ఎల్ ఏ ది వి. శివరాం, మాట్లాడుతూ బంగారు రెడ్డి, గత 30 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టి లొ కొనసాగుతూ అన్ని కార్యక్రమాలకు ముందుండి నడిపించే వారు.అంతే కాకుండా నాలుగు సార్లు తెలుగుదేశం పార్టి కరేడు పట్టణ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. తెలుగుదేశం పార్టీ ఒక మంచి నాయుకుడిని కోల్పోయం అని శివరాం, అన్నారు.ఈ కార్యక్రమం లొ కరేడు గ్రామా పట్టణ అధ్యక్షుడు కన్నా ప్రసాద్,పిగిలి శ్రీనివాసులు, మర్రిబోయిన వెంకయ్య,పున్నెపల్లి చెన్నయ్య ఎం శ్రీను



వెంకమ్మ ,మాజీ సి హెచ్ సి చైర్మన్ దార్ల మల్లికార్జున, మాజీ కో ఆప్షన్ సభ్యులు బాజీ, నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## న కిలీ విత్తనాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాలు ఇస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఆరు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలించారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని చండూర్ సీఐ ఆదిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం కనగల్ ఎక్స్ రోడ్డులోని అన్నదాత ఎరువుల దుకాణం, అగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తని ఖీ చేశారు. దుకాణదారులను అడిగి స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. లైసెన్స్‌తో పాటు, రికార్డులను పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ రైతులు ధళారులను నమ్మి మోసపోవొద్దన్నారు. లైస్సెన్స్ గల దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు మ ందులను కొనుగోలు చేయాలన్నారు.

## సినిమా



# శ్రీదేవి నోటిలో బంగారు ముక్క ఉంచి అంతిమ సంస్కారాలు..

భారతీయ సినిమా ఇండస్ట్రీలో శ్రీదేవిది ప్రత్యేకమైన స్థానం. తన అందం,అభినయంతో స్టార్ హీరోలతో సమానంగా క్రేజ్ సంపాదించుకుందీ అందాల తార. అయితే, ఈ లెజెండరీ నటి ఇప్పుడు మనతో లేరు. శ్రీదేవి ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయి దాదాపు ఏడు సంవత్సరాలవుతోంది. శ్రీదేవి ఆకస్మిక మరణం అందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అభిమానులైతే కన్నీరుమున్నీరయ్యారు. ఇక ఆమె అంత్యక్రియలకైతే లక్షలాది మంది గుమిగూడారు. హిందూ సంప్రదాయ ప్రకారం శ్రీదేవి అంత్యక్రియలు అధికారికంగా జరిగాయి. కాగా అంతిమ సంస్కారాల సమయంలో శ్రీదేవి వధువులా అలంకరించారు. అలాగే ఆమె నోటిలో బంగారు ముక్క పెట్టారు. దీని వెనుక ఒక ప్రత్యేక కారణం ఉంది శ్రీదేవి 1963 ఆగస్టు 13న తమిళనాడులోని మీనంపట్టిలో జన్మించారు. 54 ఏళ్ల వయసులో ఫిబ్రవరి 24, 2018న దుబాయ్‌లో ఆమె కన్నుమూశారు. శ్రీదేవికి వీడ్కోలు పలికేటప్పుడు, ఆమె కుటుంబం ఆమె నోట్లో ఒక బంగారు ముక్కను ఉంచింది. తమిళ హిందూ సంప్రదాయం ప్రకారం మరణించిన వారి నోటిలో కొంత బంగారాన్ని పెట్టి సాగనంపడం ఆనవాయితీగా వస్తోది. ఇందులో భాగంగానే వారు వాడిన ఉంగరాలు, దిద్దులు పెట్టి తమకు అయిన వారిని స్మశానానికి సాగనంపుతారు. ఇలా చేస్తే మరణించిన వారి ఆత్మకు శాంతి కలుగుతుందట. ఇప్పటికీ చాలా చోట్ల ఈ ఆచారాన్ని పాటిస్తున్నారు. ఈ క్రమంలోనే శ్రీదేవి అంతిమ సంస్కారాల సమయంలో ఆమె కుటుంబ సభ్యులు నటి నోటిలో ఒక బంగారు ముక్క ఉంచి సాగనంపారు.



# మీరూ వంటల్లో ఎండు కొబ్బరి వాడుతున్నారా?



దాదాపు ప్రతి ఇంటికి వంట గదిలో కొబ్బరి ఉంటుంది. ముఖ్యంగా దక్షిణాది వంటకాల్లో కొబ్బరి ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. కొబ్బరి లేకుండా వంట చేయడం అసాధ్యం. ముఖ్యంగా చేపలు, ఇతర మాంసాహార వంటకాలల్లో ఎండు కొబ్బరి ఇష్టం తింటారు. వంటకే కాదు ఆరోగ్యానికి కూడా ఎండు కొబ్బరి చాలా ముఖ్యమైనది. ఇది ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండు కొబ్బరి ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే.. ఇందులో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మెదడు పనితీరు, పేగు ఆరోగ్యం, హార్మోన్లు, రోగనిరోధక శక్తికి సహాయపడతాయి. దీని వినియోగం అధిక కేలరీలు, సంతృప్త కొవ్వు వంటి ప్రమాదాలను నివారిస్తుంది. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. అదనంగా, కొబ్బరి ఆరోగ్యకరమైన కొవ్వుకు మంచి మూలం. లారిక్ యాసిడ్ వంటి ఫైబర్ పేగు చలనశీలతను మెరుగుపరుస్తుంది.

రాగి, సెలీనియం, జింక్ వంటి ఖనిజాలు వృద్ధాప్యంలో వచ్చే వాపు, వ్యాధులను తొలగించడంలో సహాయపడతాయి. ఎండు కొబ్బరి వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఇవే..మెదడు, నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడుకు ప్రత్యామ్నాయ శక్తి వనరు. లారిక్ ఆమ్లం తేలికపాటి యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. మొత్తం న్యూరోఇన్ఫ్లమేషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. తక్కువ కార్బ్ లేదా మానసిక స్పష్టత కలిగిన వారు కొబ్బరి తప్పనిసరిగా తినాలి. జీర్ణక్రియకు సహాయపడుతుంది. రక్తంలో చక్కెరను స్థిరీకరిస్తుంది. కొవ్వు ఆక్సీకరణను పెంచుతుంది. నెమ్మదిగా ప్రేగు కదలికలు, తక్కువ చక్కెర స్థాయిల నియంత్రణకు సహాయపడుతుంది. ఎండు కొబ్బరి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. కొవ్వు పదార్థం టెస్టోస్టెరాన్, కార్టిసాల్, ఈస్ట్రోజెన్ సమతుల్యతను కాపాడుకునే స్టెరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఇది పురుషుల సంతానోత్పత్తికి కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని లోపలి నుంచి పోషిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పేగు వృక్షజాలం దెబ్బతినకుండా కాపాడుతుంది.

ఎండు కొబ్బరికారి మంచిదే.. కానీ అధిక వినియోగంతో వచ్చే అనర్థాలు ఇవే..

రోజుకు 250%-%300 కేలరీలను సులభంగా జీర్ణం చేసుకునే శక్తి మన ఒంటికి ఉంటుంది. కానీ ఇది అధికంగా తీసుకుంటే బరువు పెరగడానికి దారితీస్తుంది. అధిక బరువు/కొవ్వు కాలేయ సమస్యలు ఉన్నవారికి ఇది ప్రమాదకరం.

అధిక సంతృప్త కొవ్వు కొంతమంది వ్యక్తులలో తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ ఉత్పత్తికి కారణమవుతుంది.

ఎండిన కొబ్బరిలో భారీ మూలకాలు ఉంటాయి. జీర్ణక్రియ నెమ్మదిగా ఉండటం, పైత్య సమస్యలు, కడుపులో ఆమ్లత్వం తక్కువగా ఉండటం వల్ల ఉబ్బరం లేదా వికారం కలిగిస్తుంది.

అధిక వినియోగం కఫాన్ని పెంచుతుంది.

ఎండు కొబ్బరిని తినడానికి ఉత్తమ సమయం ఉదయం, మధ్యాహ్నం. దీనిని హెర్బల్ టీ, జీలకర్ర, సాయంత్రం స్నాక్ తో తినవచ్చు. రాత్రిపూట దీన్ని తినవద్దు. ఇది జీర్ణక్రియ, నిద్రను పాడు చేస్తుంది.

రోజుకు 4%-%6 చిన్న ముక్కలు తీసుకోవడం సురక్షితం. మీరు శారీరకంగా చురుకుగా ఉంటే భోజనంతో పాటు కూడా తీసుకోవచ్చు.

# లక్ష రూపాయల్లో లక్షణమైన ఈవీ బైక్స్.



ఏప్రిల్ 2025లో రిటైల్ గణాంకాల ఆధారంగా 58 శాతం వాటాతో ఈవీ మార్కెట్‌లో ద్విచక్ర వాహనాలు హల్‌చల్ చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, వాణిజ్య వాహనాలతో సహా మొత్తం ఈవీ విభాగం సంవత్సరానికి 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగం మొదటిసారిగా 1 మిలియన్ అమ్మకాలను సాధించింది. అలాగేసంవత్సరానికి 21 శాతం బలమైన వృద్ధిని చూసింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. కానీ మార్కెట్లో ఆల్-ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి. వీటిలో లక్ష రూపాయల లోపు అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లపై ఓ లుక్కేద్దాం.రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1

రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1 మోటర్ బైక్ ధర రూ. 90,000గా ఉంటుంది. రివోల్ట్ మోటార్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా ఉంది. ఈ కంపెనీ ఐదు ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను అందిస్తుంది. రివోల్ట్ ఆర్‌వీ1, రివోల్ట్ ఆర్‌వీ1o, రివోల్ట్ బ్లేజ్‌ఎక్స్, రివోల్ట్ ఆర్‌వీ400 బీఆర్‌జెడ్, రివోల్ట్ ఆర్‌వీ400. రివోల్ట్ మోటార్స్ లైనప్‌లో అత్యంత సరసమైన వాహనం అయిన రివోల్ట్ ఆర్‌వీ1 నిలుస్తుంది. ఈ బైక్ 2.2 కేడబ్ల్యూహెచ్ లిథియం-అయాన్ బ్యాటరీ సామర్థ్యంతో 2.8 కేడబ్ల్యూహెచ్ మోటారును కలిగి ఉంది. ఆర్‌వీ 12 గంటల 15 నిమిషాల్లో 0-80 శాతం ఛార్జ్ అవుతుంది. అలాగే ఓ సారి చార్జ్ చేస్తే 100 కి.మీ.లేజ్ ఇస్తుంది. ఈ కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, బ్యాటరీపై 5 సంవత్సరాలు లేదా 75,000 కి.మీ.ల వారంటీని అందిస్తోంది. అలాగే ఛార్జర్‌పై 2 సంవత్సరాల వారెంటీ అందిస్తుంది.

ఒబెన్ రోర్ ఈజెడ్ ఒబెన్ రోర్ ఈజెడ్ ఈవీ బైక్ ధర రూ. 90,000గా ఉంది. ఒబెన్ రోర్ ఈజెడ్ బైక్ 2.6 కేడబ్ల్యూహెచ్ 3.4 కేడబ్ల్యూహెచ్, 4.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్స్ వస్తుంది. 2.6 కేడబ్ల్యూహెచ్ మోడల్ ధర రూ. 90,000. ఈ బైక్ 52 శ్రీన్ఎం టార్క్ తో 7.5 కేడబ్ల్యూహెచ్ (10 %ఎప్త్రజూ%) అవుట్‌పుట్‌తో వస్తుంది. ఈబైక్ 95 కిలోమీటర్ల వేగతంతో దూసుకుపోతుంది. కేవలం 3.3 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 110 కి.మీ పరిధిని అందిస్తుంది. ఈ బైక్‌ను 2 గంటల్లో 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్‌కు 8 సంవత్సరాలు లేదా 80,000 కి.మీ క్లాస్-లీడింగ్ బ్యాటరీ వారంటీ ఉంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్

ఇఓలా రోడ్‌స్టర్ ఎక్స్ ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ ఈవీ బైక్ ధర రూ. 99,999గా ఉంది. ఈ బైక్ మూడు బ్యాటరీ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. 2.5 కేడబ్ల్యూహెచ్, 3.5 కేడబ్ల్యూహెచ్, 4.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎంపికల్లో ఈ బైక్‌ను కొనుగోలు చేయవచ్చు. 2.5 కేడబ్ల్యూహెచ్ వెర్షన్ ఓ సారి చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ అందిస్తుంది. అలాగే ఈ బైక్ 7 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని అందుకుంటుంది. ఛార్జింగ్ విషయానికి వస్తే ఈ బైక్ 6.2 గంటల్లో 0 %-% 80 శాతం వరకు చార్జ్ అవుతుంది. ఈ బైక్ కేవలం 3.4 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఓలా ఎలక్ట్రిక్ ఈ బైక్‌కు 3 సంవత్సరాలు లేదా 50,000 కి.మీ బ్యాటరీ వారంటీని అందిస్తోంది.

# సచిన్ రికార్డ్ బ్రేక్ చేసిన సూర్యకుమార్ యాదవ్!

ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ మరో ఐపీఎల్ 2025లో పరుగుల వరద పారించాడు. లీగ్‌లోని చివరి మ్యాచ్‌లో అదే ప్రదర్శనను కొనసాగించడం ద్వారా, సూర్యకుమార్ యాదవ్ ప్రపంచ రికార్డును కూడా సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో వరుసగా అత్యధికంగా 25 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన ఆటగాడిగా సూర్యకుమార్ యాదవ్ రికార్డు సృష్టించాడు. అంతేకాదు.. సచిన్ టెండూల్కర్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.పంజాబ్‌తో మ్యాచ్‌లో ఆరో ఓవర్లో తొలి వికెట్ పడటంతో క్రీజులోకి వచ్చిన సూర్య, 9వ ఓవర్ చివరి బంతికి బౌండరీ కొట్టి 25 పరుగుల మార్కును దాటాడు. దీంతో భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వరుసగా 14వ ఇన్నింగ్స్‌లో 25 పరుగుల మార్కును దాటాడు.దీంతో దక్షిణాఫ్రికా మాజీ టీ20 కెప్టెన్ టెంబా బావుమాను అధిగమించి సూర్య కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో తొలిసారిగా లీగ్ దశలోని ప్రతి మ్యాచ్‌లో 25 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఘనతను సూర్య సాధించాడు. సూర్యకుమార్ యాదవ్ ఈ సీజన్‌లో 605 పరుగుల మార్కును దాటాడు. దీనితో, అతను ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగుల స్కోరు రికార్డును నెలకొల్పాడు. అంతకుముందు, సూర్య ఐపీఎల్ 2023లో 605 పరుగులు చేశాడు, ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన. ప్రత్యేకత ఏమిటంటే సూర్య ముంబై మాజీ కెప్టెన్, గొప్ప బ్యాట్స్‌మన్ సచిన్ టెండూల్కర్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..